MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 331 | గురువారం 16 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# దేశ ఆర్థిక విప్లవానికి ఏపీ కీలక ప్రాంతం



- కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి
- రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది
- దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు కాబోతోంది
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం
- కర్నూలు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ










**(అంకుశం ప్రతినిధి, కర్నూలు, అక్టోబర్ 16)**

దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. శ్రీకాకుళం నుంచి ఆంగుల్ వరకూ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేశాం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివద్ధి దిశగా నడుస్తోంది. 20 వేల సిలిండర్ల సామర్థ్యంతో ఇండేన్ బాటిలింగ్ ప్లాంట్‌ను చిత్తూరులో ప్రారంభించాం. మల్టీమోడల్ ఇన్ఫ్రా ప్రాజెక్టులతో కనెక్టివిటీ పెంచుతున్నాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకూ కొత్త హైవేతో కనెక్టివిటీ పెరిగింది. రైల్వే రంగంలో కొత్త యుగం ప్రారంభమైంది... ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా ప్రాజెక్టులను ప్రారంభించు కున్నాం. వికసిత్ భారత్ 2047 సాధన సంకల్పానికి స్వర్ణాంధ్ర లక్ష్యం మరింత బలం అందిస్తుంది. డబుల్ ఇంజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ వేగాన్ని మరింతగా పెంచుతుంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫీషియల్ - మిగతా2లో

# రాయలసీమకు హైకోర్టు బెంచ్!

- కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**(అంకుశం ప్రతినిధి, కర్నూలు, అక్టోబర్ 16)**

రాయలసీమకు త్వరలో హైకోర్టు బెంచ్ రానుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి - మిగతా2లో

# కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలి

- ప్రధానమంత్రి మోదీ నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం
- కర్నూలు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**(అంకుశం ప్రతినిధి, కర్నూలు, అక్టోబర్ 16):**

కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు స్థిరంగా కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నిర్ణయంతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ప్రయోజనం కలిగింది. ఆత్మ నిర్భర భారత్ తో దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు మోదీ. పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వాలపై నమ్మకం ఉండాలి. 'దేశంలో పన్నుల భారం పెరగడమే తప్ప ఎప్పుడూ తగ్గిన దాఖలాలు ఉండవు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది. విద్యా, వైద్యం ఖర్చుల భారం నుంచి ప్రజలకు ఊరట. సభలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

# జిఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి



- ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోదీ సహకారం
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు
- కర్నూలు సూపర్ జిఎస్ టి %-% సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

**అంకుశం ప్రతినిధికర్నూలు, అక్టోబర్ 16**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిధిగా - మిగతా2లో

# బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు
- తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం
- బంద్ విజయవంతం కావాలి



**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వే షన్లలో వెనకడుగు వేసే ప్రకస్తే లేదని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశా రు. గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ' కుల సర్వేకు ఆద్యులు రాహుల్ గాంధీ. స్వాతం త్ర్యం అనంతరం శాస్త్రీయ బద్ధంగా కుల సర్వే నిర్వహించి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చాం. కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉ న్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు - మిగతా3లో

# కుతుకులూరు వైయస్ఆర్‌సీపీ అడ్డా - డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

- కుతుకులూరు గ్రామ శాఖ అధ్యక్షులుగా వీర వెంకటరెడ్డి నియామకం
- విద్యార్థి విభాగం అధ్యక్షులుగా సత్య రమేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ
- కుతుకులూరు గ్రామం వైయస్ఆర్‌సీపీ అడ్డా అని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్య
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఉత్సాహభరిత సమావేశం






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 16:** అనపర్తి నియోజకవర్గంలోని అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో వైయస్ఆర్‌సీపీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులుగా వీర వెంకటరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులుగా సత్య రమేష్ రెడ్డి నియమితులైన నాయకులకు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వీరిని దుస్సాలువతో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ నేతలను సత్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కుతుకులూరు గ్రామం వైయస్ఆర్‌సీపీ అడ్డా రామకృష్ణారెడ్డి నువ్వు ఎన్ని బెదిరింపులు, దాడులు చేసినా ప్రజల గుండెల్లో వైయస్ఆర్‌సీపీ జెండా ఎగురుతూనే ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) (అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), సత్తి సూరారెడ్డి (పొలమూరు గ్రామ ఉపసర్పంచ్), వీర వెంకటరెడ్డి (గ్రామ కన్వీనర్), సబ్బెళ్ళ నాగిరెడ్డి (గ్రామ ఉపసర్పంచ్), పడాల దుర్గా రెడ్డి (ఆర్.కే) (నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు), తేతలి రుక్మిణి (మండల మహిళా విభాగం అధ్యక్షురాలు), మండ సుజాత, పులగం వీర్రెడ్డి, సత్తి రాజశేఖర్ రెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, గొలుగూరి సురేంద్రరెడ్డి, సత్తి రమేష్ రెడ్డి తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి దివ్య క్షేత్రం కోనసీమ జిల్లాలో ఉండడం మనందరికీ గర్వకారణం- ఎమ్మెల్యే బండారు

- తిరుమల తరహాలో వాడపల్లి బ్రహ్మోత్సవాలు
- వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషిచేస్తా
- బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- కళ్యాణం లడ్డూను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 16:** వాడపల్లి దివ్య క్షేత్రం కొత్తపేట నియోజకవర్గంలో ఉండడం మనందరికీ గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. తిరుమల తరహాలోనే వాడపల్లి బ్రహ్మోత్సవాలు, వాహన సేవలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆయనకు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన తిరుప్పావడ సేవలో పాల్గొన్నారు. తిరుమలలో ప్రతి గురువారం నిర్వహించే ఈ సేవ అత్యంత పుణ్యఫల ప్రదాయికమైనదిగా శాస్త్రాలు చెబుతున్నాయని, స్వామివారిని శాంతి స్వరూపంగా ఈ సేవలో కొలుస్తారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఆయన లక్ష తులసి పూజ, ప్రధాన హోమాలు, దిగ్దేవతా బలిహరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థానం నూతనంగా తీసుకువచ్చిన కళ్యాణం లడ్డూను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. రూ.100విలువతో 450 గ్రాముల బరువుతో ఈ మహా లడ్డు నేటి నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రసాద్ స్కీం, ఓ ఎన్ జి సి, రుడా మొదలైన వాటి నుంచి నిధులు సేకరించి వాడపల్లిని ఒక గొప్ప దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తిరుమల తరహాలోనే వాడపల్లిలో అన్ని రకాల వాహన సేవలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని 90 టాయిలెట్లు ఏర్పాటు, పార్కింగ్ సౌకర్యం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శానిటేషన్ ఏ ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామన్నారు. మరీ ముఖ్యంగా తాగునీరు,అన్న ప్రసాదం ఏర్పాట్లు జరిగాయన్నారు. స్వామివారి దర్శనానికి గతంలో గంటలు కొద్ది సమయం పట్టిదని ప్రస్తుతం ఒక గంట వ్యవధిలోనే అన్ని రకాల దర్శనాలు పూర్తయ్యేలా చూస్తున్నామన్నారు. ఈ ఆలయ అభివృద్ధిని మొదటి ప్రాధాన్యతగా భావిస్తున్నామన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ కి స్వాగతం పలికిన మంత్రి పయ్యావుల కేశవ్



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 16:** కర్నూలు జిల్లా ఓర్వకలు మండలం నన్నూర్ గ్రామ సమీపంలో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమం లో పాల్గొనడానికి విచ్చేసిన ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో గౌరవ భారతదేశ ప్రధానమంత్రి మాన్య నరేంద్ర మోదీ ,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గార్లతో కలిసి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఇతర మంత్రులు స్వాగతం పలికారు

## పొలాలకు వెళ్లే రహదారిని మరమ్మత్తు చేయించండి




**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 16:** గ్రామంలో పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మత్తు చేయించాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మిని గ్రామ రైతులు కోరారు. బుక్కచెర్ల గ్రామ పంచాయతీలో పీఆర్ జేఈ కిషోర్, ఉపాధి పథకం ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీతో కలిసి పర్యటించారు. గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి నలల్లమ్మ గుడి వరకు కొత్తగా వేసిన బీటీ రోడ్డుతోపాటు గోకులం షెడ్డు నిర్మాణాలను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం నిధులతో మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు వేయడానికి అంచనా మొత్తం సిద్ధం చేయాలని ఏపీఓ, ఈసీలను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, తలారి ఓబిలేసు, కురుబ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# బైరెడ్డిశబరి వల్లే నేను ఈ రోజు శ్రీశైలం వచ్చా

**భారత ప్రధాని నరేంద్ర మోడీ**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని పొగర్తలతో ముంచిన ప్రధాని మోడీ**



శ్రీశైలం పర్యటనలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ఉదయం 10.15 గంటలకు నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయం కు చేరుకున్నారు. ఓర్వకల్లు విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహమ్మద్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తదితరులు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన మంత్రికి మంత్రులు, ఎంపీ లను పరిచయం చేస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కీ సీఎం పరిచయం చేస్తుండగా వెంటనే స్పందించిన ప్రధాని మోడీ శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. పార్లమెంట్ లో పలుమార్లు సార్ శ్రీశైలం రండి, శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలనీ పిలిచారని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోడీ జీ మీరు ఎలా ఉన్నారు?సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి అనగానే, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసుఆమె నన్ను చాలాసార్లు శ్రీశైలానికి రమ్మని పిలుచుకు వచ్చింది. శబరి వల్లే ఈ రోజు నేను శ్రీశైలం వచ్చాను. శబరి మీకు నా ఆశీస్సులు అని ప్రధాన మంత్రి అనగానే అక్కడ ఉన్న మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఆశ్చర్యంకు గురైయ్యారు. ప్రధాన మంత్రి అందరి ముందు పొగడడంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందంకు అవదులులేవు.

# రాష్టానికి చంద్రబాబు ఒక వరం..

**కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ సభలో పాల్గొన్న దగ్గుపాటి ప్రసాద్**



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 16:** డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో జెట్ స్పీడ్ తో అభివృద్ధి జరుగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటికే నాలుగు రోజులుగా ప్రధాని సభ ఏర్పాట్లలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని మోదీ రాయలసీమ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయలసీమలోని పుణ్యక్షేత్రాల గురించే కాకుండా ప్రజల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. భారత దేశానికి ప్రధాన మంత్రి మోదీ, ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక వరం లాంటివారన్నారు. వారు ప్రతి నిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తున్న నాయకులన్నారు. అలాంటి ఇద్దరు గొప్ప నాయకులతో కలిసి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ కృషితో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ను విశాఖకు తీసుకొస్తున్నారన్నారు. ఈ సంస్థ రాకతో ఏపీకి ప్రపంచ పటంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రధాన మంత్రి సహకారంతో రాష్ట్రంలో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్టులు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు

- గీత దాటితే వేటు తప్పదు: డీజీపీ శివధర్ రెడ్డి




సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు, సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. హెూం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని, అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ.. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు..

## ప్రధాని ప్రసంగం మాకు స్ఫూర్తి నింపింది పరిటాల సునీత

- ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం..
- కర్నూలులో జరిగిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభలో పాల్గొన్న సునీత
- రాయలసీమ ప్రాంతానికి మరింత సాయం అవసరమన్న ఎమ్మెల్యే సునీత






**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 16:** ఎన్డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కర్నూలు జిల్లాలోని నన్నూర్ టోల్ ప్లాజా వద్ద జరిగిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ బహిరంగ సభకు తోటి ఎమ్మెల్యేలతో కలిసి హాజరయ్యారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాల అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పూర్తిగా సహకారం అందిస్తోందన్నారు. దేశం కోసం ప్రధాన మంత్రి మోదీ, రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ఈ ప్రాంతానికి సాయం చేయాలని ఎమ్మెల్యే సునీత కోరుకున్నారు..

## చేనేత కుటుంబాన్ని ఆదుకోండి రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 16:** ధర్మవరం పట్టణం శాంతి నగర్ కు చెందిన చేనేత కార్మికుడు ఎస్. కొండప్ప (47) మృతి చెందడం తో ప్రస్తుతం ఆ కుటుంబం వీధిన పడింది. ఈ పేద చేనేత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శాస్త్రోక్తంగా శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం






**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 16:** తిరుపతి శ్రీ స్వామివారి ఆలయంలో అక్టోబరు 20న దీపావళి ఆస్థానం సందర్భంగా గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ఉదయం 5 గం.లకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన, నివేదన, శాత్తుమొర నిర్వహించారు. తదుపరి కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా గోడలకు (లేపనం) పూశారు. అనంతరం భక్తులను ఉదయం 09.30 గంటల తర్వాత సర్వ దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, అర్చకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రభుత్వ బాలుర హాస్టల్ లో పరిశుభ్రత పై విద్యా భోధన



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 16:** ప్రభుత్వం నిబంధనలు మేరకు ధర్మవరం ఎస్ సి బాయ్స్ హాస్టల్ లో రాత్రి వేళ ప్రత్యేక విద్యా భోధన చేస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ కె. శివశంకర్ తెలియజేసారు. హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రత, స్వచ్ఛభారత్ గురించి వివరించినట్లు ఆయన తెలియజేసారు.

# "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సులో పాల్గొన్న యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 16:** అనపర్తి తిలక్ రెడ్డి వర్తక సంఘం కళ్యాణ మండపంలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ద్వారా రవాణా, లాజిస్టిక్స్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని అలాగే వాహనాలు కొనుగోలు, నిర్వహణ ఖర్చు తగ్గింపు అవగాహన కల్పించడం కోసం తూర్పుగోదావరి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" రవాణా లాజిస్టిక్స్ రంగానికి కలిగిన లబ్దిని తెలుపుతూ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్ని కర పత్రిక ను ఆవిష్కరించి,అవాగాహన ర్యాలీ లో పాల్గొన్న యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా కొత్తగా వాహనాలను కొనుగోలు చేసినప్పుడు ఒక్కొక్క వాహనం మీద ధరలు తగ్గడం జరిగింది. అలాగే మన ఆటో సోదరులందరూ కూడా వాహనాలకు సంబంధించి స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేసేటప్పుడు కూడా ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే




ఈ కార్యక్రమం జివిస్టి సంస్కరణలు మీద ఒక అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందు జివిస్టి ధరలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు జివిస్టి తగ్గించిన తర్వాత ధరలు ఎలా ఉన్నాయి అనేది అందరూ అర్థం చేసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ఆటోమొబైల్స్ వాళ్లే కాకుండా అన్ని రంగాలలో జీఎస్టీ రేట్లు తగ్గించడం జరిగింది.వాటి మీద అవగాహన కల్పించడం కోసం ఈ సదస్సును పెట్టడం జరిగింది. అంతేకాకుండా కొత్తగా మనం వాహనాలను




కొనేటప్పుడు ఇంతకుముందు ఉన్న జీఎస్టీ ఎంత? కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన ధరలు తర్వాత ఎంత ? అనేది అందరికీ అవగాహన కల్పించడం కోసం మనందరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియచేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ తూర్పుగోదావరి జిల్లా అధికారులు,ఆటో యూనియన్ సభ్యులు, వ్యాపారస్తులు, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అనుమతులు ఇస్తే మూల్యం చెల్లించక తప్పదు-ఇప్పటికైనా అధికారులు మేలుకుంటారా?

- అగ్నిమాపక సిబ్బంది పర్యవేక్షణలో షాపులు నిర్వహించాలి
- నిబంధనలు కఠినంగా అమలు చేయాలంటున్న ప్రజలు
- వరుస పేలుళ్ళతో హడలిపోతున్న జనం

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ (P.శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కథనం):** దీపావళి పండగ దగ్గర పడుతుండడంతో బాణసంచా షాపులు పెట్టేందుకు జిల్లాలో పలువురు సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. బాణసంచా గోడౌన్లు, షాపులు,తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలి.తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే దీపావళి పండగ వేళ ప్రాణ నష్టాలు,గాయాలు పాలు కావాల్సి వస్తుంది.నిబంధనలకు నీళ్ళు వదిలి కాసులకు కక్కుర్తి పడి సంబంధిత అధికారులు అడ్డగోలుగా బాణసంచా దుకాణాలకు అనుమతి ఇస్తే అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే తీవ్ర ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల రాయవరం శివారు కొమరిపాలెం కి చెందిన లక్ష్మీగణపతి ఫైర్ వర్క్స్ లో జరిగిన



బాణాసంచా పేలుళ్ల సంఘటనలో ఇప్పటికే 10 మంది మృతి చెందడం నలుగురు అనపర్తి ప్రాంతానికే చెందిన వారు కావడంతో దీపావళి వేళ తీవ్ర విషాదం నెలకొంది. ఇక బాణసంచా షాపుల నిబంధనలు పరిశీలిస్తే నివాసాలకు దగ్గరగా తాత్కాలిక,శాశ్వత బాణసంచా విక్రయ షాపులు ఏర్పాటుకు అనుమతి లేదు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో, హైటెన్షన్ విద్యుత్ తీగల కింద దుకాణాలు పెట్టకూడదు, వీలైనంతవరకు ఊరు శివారున ఏర్పాటు చేసే విధంగా




అధికారులు చర్యలు చేపట్టాలి, షాపుకి షాపుకి మూడు మీటర్ల దూరం ఉండేలా చూడాలి, నీటి సదుపాయం ఉండాలి, పొగ తాగరాదని బోర్డులు ఏర్పాటు చేయాలి, డ్రై కెమికల్ పౌడర్ నాలుగైదు కిలోలు కార్బన్ డై ఆక్సైడ్ దుకాణంలో ఏర్పాటు చేసుకోవాలి,నిబంధనలకు మించి నిలువలు ఉంచరాదు, చిన్నపిల్లల పనిలో పెట్టుకోకూడదు, అగ్నిమాపక సాధకాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.మరి సంబంధిత అధికారులు వీటి పైన దృష్టి పెట్టి కఠినంగా వ్యవహరిస్తారా లేక ఎప్పటిలానే యథా తథా కింద వ్యవహరిస్తారో వేసి చూడాలి.

# ప్రక్కవాళ్ల అక్రమ ట్రాన్స్ఫార్మర్లు కనిపించలేదా.?

- ప్రమాదకరంగా 40 అక్రమ ట్రాన్స్ఫార్మర్లు
- సగిలేరుకు నీళ్లు వస్తే వేలమంది ప్రాణాలు గాల్లో..
- అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గారా.?
- విద్యుత్ శాఖను సూటిగా అడిగిన చాపాటి

**.పోరుమామిళ్ల, అక్టోబర్ 16(అంకుశం పత్రిక):** నాది మాత్రమే అక్రమ సర్వీసా..? సగిలేరు నది ఒడ్డున వున్న సర్వీసులన్నీ సక్రమ సర్వీసులా...నాతో బాటు మిగిలిన 40 అక్రమ సర్వీసులను కూడా తొలగించాలి అంటూ గురువారం చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం అందచేశారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలోనే విలేఖరులతో మాట్లాడుతూ...మూడురోజుల్లో 26331130003372 సర్వీస్ నెంబర్లో వున్న నా ట్రాన్స్ఫార్మర్ తొలగించాలని ఏఈ ట్రాన్స్ఫార్మర్ స్తంభానికి నోటీస్ అంటించి వెళ్లడం చాలా భాదాకరంగా ఉందని, నేనేమైన అడ్రస్ లేనివాన్నా అని వాపోయారు. సర్వే నెంబర్ 1194 లో ట్రాన్స్ఫార్మర్ ఉందని తొలగించాలని నోటీసులో పేర్కొన్నారని అన్నారు. నేనొక్కడినే అక్రమ ట్రాన్స్ఫార్మర్ బిగించానా? ఎంతోమంది అక్రమంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించుకున్నారు వాటిని



తొలగించే ధైర్యం ఎందుకు చేయడం లేదని విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. రంగసముద్రం పంచాయతీ పరిధిలోని శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయం దగ్గర ఉన్న సగిలేరు నది వెంబడి 40 ట్రాన్స్ఫార్మర్లు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మూడు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం జరిగిందని, భూమిపైనే అర్తులతో కల్గిన విద్యుత్ తీగలు ఉన్నాయని అన్నారు. సగిలేరుకు నీళ్లు వచ్చి తీగలందులో మునిగిపోతే వేల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉందని, అవి మాత్రం అధికారులకు కనిపించడం లేదని చాపాటి అన్నారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా పొంచి ఉన్న వీటికి ఏనాడైనా నోటీసులు ఇచ్చారా, వెళ్లి పరిశీలించారా అని నిలదీశారు. ఈ మధ్యకాలంలో సగిలేరు ప్రాంతంలో విద్యుత్ తీగలు తగిలి అనేక పశువులు మృత్యువాత పడ్డ విషయం మరిచారా అన్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసిన వారు అధికార పార్టీ నాయకులు కావడం వల్ల పంచాయితీలు చేసి సక్కబెట్టింది వాస్తవం కాదా అన్నారు. అలాగే సగిలేరు గుంతపల్లి దగ్గర విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు వ్యక్తులు చనిపోయిన సంగతి మరిచారా అన్నారు. ప్రమాదకరంగా ఉన్నటువంటి అక్రమ సర్వీస్ లన్నీ వదిలేసి అధికారికంగా సర్వీస్ పొందిన నా ట్రాన్స్ఫార్మర్ మాత్రమే మీకు అక్రమ ట్రాన్స్ఫార్మర్ గా కనిపిస్తుందా అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కుట్రపూరితంగా నాపట్ల ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. నాతోపాటు మిగిలిన 40 అక్రమ ట్రాన్స్ఫార్మర్లు తొలగించని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసి వస్తుందని విద్యుత్ అధికారులను చాపాటి నారాయణరెడ్డి హెచ్చరించారు.

## జీఎస్టీ పైన ప్రజలకు అవగాహన.. ధర్మవరం ఆర్టీవో కె. రాణి ఆధ్వర్యంలో ర్యాలీ




**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 16:** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో కాలేజీ సర్కిల్ నుండి ఎర్రగుంట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆర్టీవో రాణి, పుట్టపర్తి ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ చందు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణా రంగంలోనూ, వాణిజ్య పన్నుల విభాగంలో 28 శాతం నుండి 18 శాతానికి జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు వాహనదారులు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణములోని రవాణా షోరూం యాజమాన్యం, సిబ్బంది, ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

## చిచ్చు పెడుతున్నాడని.. పొగ బెట్టారు

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. నిన్న మేడారం అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. అంతకుముందు అభివృద్ధి పనులకు సంబంధించి తను చెప్పిన వారికి కేటాయింపు జరగడంలేదని సురేఖ అంతర్గతంగా వ్యాఖ్యానించినట్టు మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. దీనికి తోడు కొండా దంపతులు ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ ప్రవేశం చేశారని.. కొండా దంపతులతో సీరియస్ గా మాట్లాడారని ప్రచారం కూడా జరిగింది. గులాబీ పార్టీకి చెందిన మీడియా ఈ వార్తలకు విరితమైన ప్రయారిటీ ఇచ్చింది. ఇవన్నీ నిజం కాదని.. ఊహాగానాలు మాత్రమేనని కొండా క్యాంప్ పేర్కొంది.ఇదంతా జరుగుతుండగానే కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సురేఖ ప్రైవేట్ ఓ ఎస్ డి సుమంత్ ను ఆ పదవి నుంచి తొలగించింది. సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలో డిప్యూటేషన్లు, బదిలీలు మొత్తం సుమంత్ చెప్పినట్టే జరుగుతున్నాయని తెలుస్తోంది. దీనికి సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు వినిపించాయి. సుమంత్ ఏకంగా ఐఏఎస్ స్థాయి వ్యక్తులకు ఆర్డర్లు వేసేంతగా ఎదిగారని ఆరోపణలు వినిపించాయి. పాలనాపరమైన వ్యవహారాలలో సుమంత్ కలగచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకొని సుమంత్ ను పక్కన పెట్టారు.సుమంత్ ను పీసీబీ టెర్మినేట్ చేసేది. దేవాదాయ, అటవీ శాఖలలో తన స్థానాన్ని ఆయన దుర్వినియోగం చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడారం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పనుల విషయంలో సురేఖ, శ్రీనివాస రెడ్డికి మధ్య విభేదాలు ఏర్పడేందుకు కారణం అతడేనని తేలింది. సరిగ్గా 2023లో డిసెంబర్ నెలలో సుమంత్ ఓ ఎస్ డి గా నియమితులయ్యారు. ఆయన కాంట్రాక్ట్ ను 2025 వరకు పొడగించారు. తనకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు.. తెర వెనుక ఇతర వ్యవహారాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతనిపై వేటువేసింది.సుమంత్ ను తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అటవీ శాఖలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్నత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళని కలిసిన ఈస్టన్ డెల్టా ప్రోజెక్ట్ చైర్మన్, వైస్ చైర్మన్లు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 16:** ఈస్టర్న్ డెల్టా ప్రోజెక్ట్ కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి లు గురువారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ కు పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం వారు తాపేశ్వరం, పసలపూడి లాకులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండపేట డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు పడాల వెంకట సుబ్బారెడ్డి, రామచంద్రాపురం డిసి నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, ఏడిద నీటి సంఘం అధ్యక్షులు కొలుపోటి సత్యనారాయణ మూర్తి (అబ్బు), కాజులూరు డిసి చైతన్య, కొమరిపాలెం డిసి కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, ఆయా డిసి లు, డబ్ల్యూఏ ప్రెసిడెంట్లు, అధికారులు ఇరిగేషన్ ఇ.ఇ రామకృష్ణ, డి.ఇ రమేష్ బాబు, ఎ.ఇ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- డిఎంహెచ్ ఓ నాగరాజు



**పోరుమామిళ్ల /కడప, అక్టోబర్,16 (అంకుశం పత్రిక):** ప్రైవేటు హాస్పిటల్స్ తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనుమతులు లేకుండా ప్రైవేటు హాస్పిటల్స్ నడపకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. గురువారం కడప పట్టణములోని కృష్ణ డెంటల్, శ్రీ సాయి నర్సింగ్ హోమ్, శ్వేతా హాస్పిటల్, ఇమేజింగ్ దయాగ్నొస్టిక్ సెంటర్, శ్రీజ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్, తులసమ్మ హాస్పిటల్, పల్లా హాస్పిటల్, దీపక్ డెంటల్, శ్రీ గణేష్ చెస్ట్ క్లినిక్, రవితేజ దయాగ్నొస్టిక్ సెంటర్లు, ప్రైవేటు ఆస్పత్రులను స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రుల్లో ధరల పట్టికను ప్రదర్శించాలని, హాస్పిటల్ లో ప్రజలకు ఇచ్చే వైద్య సేవల గురించి వివరించాలని, రుసుము చెల్లించిన వారికి రసీదు ఇవ్వాలని, ఓ.పి, ఐ.పి మొదలగు రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలని, ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండాచూసుకోవాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో, స్కానింగ్ నిర్వహించిన ప్రతి ఒక్కరి సమాచారాన్ని ఫారం -ఎఫ్ ద్వారా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై సమాచారం అందినచో పీసీ & పిఎన్ డి టీ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, ల్యాబ్ లు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని, అనుమతులు లేకుండా ప్రైవేటు హాస్పిటల్స్ నడపకూడదని డిఎమ్ హెచ్ ఓ నాగరాజు తెలియజేశారు.

## గ్రామీణ విలేఖరులకు 17,18 తేదీల్లో పునశ్చరణ తరగతులు

- అనంతపురం జిల్లా 'రాయదుర్గం'లో తరగతులు నిర్వహణ
- సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్






**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 16):** గ్రామీణ విలేఖరులకు సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 17,18 తేదీల్లో పునశ్చరణ తరగతులు అనంతపురం జిల్లా రాయదుర్గంలో పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తరగతులను ప్రారంభిస్తారనితెలిపారు. 17న ఉదయం ఆంధ్ర జ్యోతి అనంతపురం ఎడిషన్ ఇంఛార్జి విజయభాస్కర్ రెడ్డి గ్రామీణ రిపోర్టింగ్ లో మెళుకువలు, విలేఖరుల నుంచి డెస్క్ ఏమి కోరుకంటుంది అనే అంశాల పై ప్రసంగిస్తారు. మధ్యాహ్నం తరగతుల్లో హైదరాబాద్ కు చెందిన ఇంగ్లీష్, విదేశీ భాషల యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి డా. కె. రాజారాం 'డెవలప్ మెంట్ జర్నలిజం' పై ప్రసంగిస్తారు. అనంతరం కృత్రిమ మేధ అంశం పై సీనియర్ జర్నలిస్ట్ విజయకుమార్ ప్రసంగిస్తారు. 18న 'క్రై మ్ రిపోర్టింగ్' పై ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ శ్రీశైలం రమేష్ ప్రసంగిస్తారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ ఏ. రాఘవ శర్మ 'పత్రికా భాష' అంశం పై ప్రసంగిస్తారు. తర్వాత 99 టీవీ చీఫ్ ఎడిటర్ తోట భావన్నారాయణ 'గ్రామీణ వార్తలు %-% ఎలెక్ట్రానిక్ మీడియా' అంశం పై ప్రసంగిస్తారు. పునశ్చరణ తరగతుల ముగింపు ఉత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొంటారని వెల్లడించారు.

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 16:** మెడికల్ కాలేజీ ప్రయివేటీ కరణ ఉద్యమం లో భాగంగా రాష్ట్ర వై ఎస్ ఆర్ సిపీ పిలుపు మేరకు జగనన్న ప్రజా ఉద్యమం కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి లో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న



ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ కొత్త గా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటీ కరణ చేయరాధన్నారు. ప్రతి జిల్లా లో నాణ్యమైన విద్యా, వైద్య సేవలు అందించాలని మొదలైన ప్రజా సమస్యలతో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న తాడిమర్రి వై ఎస్ ఆర్ సిపీ నేతలకు, కార్యకర్తలకు ధర్మవరం వైసిపి నాయకులు గుర్రం శ్రీ నివాస రెడ్డి, గోరకాటి పురుషోత్తం రెడ్డి,బాల్ రెడ్డి, దేవరకొండ రమేష్, రాజశేఖర్ రెడ్డి, చెలిమి రామయ్య, చిగిచెర్ల ప్రభాకర రెడ్డి చందమూరి నారాయణ రెడ్డి, వి. జయరాం రెడ్డి, మాసపల్లి సాయి కుమార్, కత్తె పెద్దన్న తదితరులు కృతజ్ఞతలు తెలియజేసారు.